మహనీయుల త్యాగాలు మరువద్దు


మార్కాపురంలో రిపబ్లిక్ డే వేడుకల్లో సబ్ కలెక్టర్ త్రివినాగ్


రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న కృష్ణచైతన్య


రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా ఆరవ అదనపు జడ్జి శుభవాణి, న్యాయమూర్తులు


జెండాను ఆవిష్కరిస్తున్న అటవీశాఖ డీడీ నిషాకుమారి సిబ్బంది


అర్ధవీడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకట్రావు

● సబ్ కలెక్టర్ త్రివినాగ్

మార్కాపురం: మహనీయుల త్యాగాలు ఎన్నటికీ మరిచిపోవద్దని సబ్ కలెక్టర్ త్రివినాగ్ పేర్కొన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ మహనీయుల స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు డిప్యూటీ తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక జార్జి ఫార్మసీ కళాశాలలో కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ మస్తానయ్య, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు. కిట్స్ కళాశాలలో సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య, ఎన్ఎస్ విద్యా సంస్థల్లో అగ్రికల్చర్, హార్టికల్చర్, న్యాయ కళాశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ నాదెళ్ల చంద్రమౌళి, ఫౌండర్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం, రెడ్డి మహిళా కళాశాలలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే, కళాశాల కరస్పాండెంట్ జంకె వెంకటరెడ్డి, గొలమారి తాతిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

✎ అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ సందీప్ కృపాకర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ యు.నాగరాజు, పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ సుబ్బారావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సైలు సైదుబాబు, డాక్టర్ రాజమోహన్, అంకమరావు, అహరోన్ తదితరులు పాల్గొన్నారు.

✎ జిల్లా ఆరో అదనపు న్యాయస్థానం ప్రాంగణంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి శుభవాణి, సీనియర్ సివిల్ జడ్జి దేవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కిశోర్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బాలాజీ, బార్‌అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భూపని కాశయ్య, అనీల్‌కుమార్, ఉపాధ్యక్షుడు రవీంద్రనాథ్, కోశాధికారి స్టాలిన్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీకుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పురాణం సుబ్రహ్మణ్యం, యూసఫ్‌అలీ, బాల రంగారెడ్డి, వి.శ్రీనివాసరావు, బాలూ నాయక్, గాంధీరెడ్డి, కేవీ నారాయణరెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

✎ స్థానిక జీజీహెచ్‌లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.మారుతీదేవి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు సర్టిఫికెట్లు అందించారు.

తర్లుపాడు: స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 76 మీటర్ల జాతీయ జెండాతో తర్లుపాడు వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో హోరెత్తించారు. తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ తమ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. మీర్జపేట జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం కె.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు, వ్యాసరచన విజేతలకు బహుమతులు అందించారు. చెన్నారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పట్టాభిరామస్వామి టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో గత ఏడాది 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సన్మానించి బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పొదిలి: స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఈఈ నాయక్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సీఐ భవాని, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వేమన, ఎమ్మార్సీలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చిరంజీవి, వెలుగు కార్యాలయంలో ఏపీఓ గోపాలరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారతదేశాన్ని సర్వసత్తాక రాజ్యంగా నిలబెట్టిన జాతీయ నేతల సేవలను కొనియాడారు.

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంఈఓ నరసింహారావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, కొనకనమిట్ల, గొట్లగట్టు, పెదారికట్ల, మర్రిపాలెం, చినారికట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. గొట్లగట్టు కేజీబీవీలో ఎస్‌ఓ రాఘవ సురేఖ, నాగంపల్లిలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీటీసీ కోంద్రు వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజ్‌కుమార్, కొనకనమిట్ల, గొట్లగట్టు ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్లు బాలయ్య, పృథ్వీరాజ్ జెండా ఆవిష్కరించారు.


మువ్వన్నెల అలంకరణలో భీమలింగేశ్వరస్వామి


కొనకనమిట్ల ఎంపీడీఓ కార్యాలయంలో..


రాచర్లలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఖాశింబి

పొదిలి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.శోభన్‌బాబు, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏఓ జైనలాబ్దీన్, విద్యుత్ సబ్ డివిజనల్ ఆఫీస్‌లో ఏడీఈ హరిబాబు, ఉన్నగురువాయుపాలెం పశు వైద్యశాలలో డాక్టరు మణిశేఖర్, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టరు సుగుణకుమార్, గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని కీర్తించారు.

గిద్దలూరు రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కడప లక్ష్మి, నగర పంచాయతీలో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ డి.వెంకటదాసు, అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ నిషాకుమారి, ఎల్ఐసీ కార్యాలయంలో ఏబీఎం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘ భవనం వద్ద రిటైర్డ్ ఉద్యోగులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో, పీఆర్ కాలనీలోని బాలుర వసతి గృహం, సంజీవని వృద్ధాశ్రమంలో రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్న తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి, ఆర్.ఐ భాస్కర్‌రావును పలువురు అభినందించారు.

✎ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేఎస్ పల్లె గ్రామ సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు మువ్వన్నెల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి, డీఆర్‌ఓ వంశీ, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, ఎంపీడీఓ చెన్నారావు, వసతి గృహ నిర్వాహకులు ఆంజనేయరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

కంభం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, కంభం సర్కిల్ కార్యాలయంలో సీఐ మల్లికార్జున, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరసింహారావు, మాజీ సైనికుల కార్యాలయంలో పాండు, భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అర్ధవీడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకట్రావు, తహసీల్దార్ కార్యాలయంలో నాగార్జునరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుదర్శన్, ఎమ్మార్సీలో ఎంఈఓ లక్ష్మీనాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొమరోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ మస్తాన్‌వలి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎమ్మార్సీలో ఎంఈఓ వెంకట రత్నం త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అశ్వనీకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి దేశభక్తి గేయాలు ఆలపించారు.

రాచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్.ఖాశింబి, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ భారతిబాయ్, ఎమ్మార్సీలో ఎంఈవోలు వారణాసి గిరిధర్ శర్మ, కోటేశ్వరరావు, పోలిస్‌స్టేషన్‌లో ఎస్సై పి.కోటేశ్వరరావు, కేజీబీవీలో ఎస్‌వో మాలకొండమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

బేస్తవారిపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో బొల్లా బాలిరెడ్డి, పి.వెంకటరాజు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జితేంద్రకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎస్‌వీ రవీంద్రారెడ్డి, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ సన్యాసిరావు జెండాను ఆవిష్కరించారు. బేస్తవారిపేట జంక్షన్‌లో వార్ మెమోరియల్ స్తూపం వద్ద మాజీ సైనికులు నివాళులర్పించారు. సైనిక వితంతువులను ఘనంగా సన్మానించారు.

దేశభక్తిని చాటుదాం

మార్కాపురం టౌన్: దేశభక్తిని చాటుకుందామని ఆకాశవాణి మార్కాపురం కేంద్ర కార్యక్రమ నిర్వహణాధికారి పి ప్రశాంత్ కిరణ్ అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ఆకాశవాణి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్లుపాడు రోడ్డులో అమరజవాను స్తూపం వద్ద పలువురు నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కమిషనర్ నారాయణరావు, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, నాలికొండయ్య, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, తదితర నాయకులు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. దరిమడుగు ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం కె.ఎర్రయ్య జెండాను ఆవిష్కరించారు. రిటైర్డు హెచ్‌ఎం జీపీ రామయ్య విద్యార్థులకు రూ.2 వేలు విలువైన పెన్నులు, పెన్సిల్లు, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. వివేకానంద విద్యా పీఠంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వీరారావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో రామాయణం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.


పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..


పొదిలి : ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో..


ఉప్పలపాడు పీహెచ్‌సీలో జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుగుణకుమార్


కొమరోలులో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు


కంభంలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ మల్లికార్జున్


బేస్తవారిపేట : మాజీ సైనికుల కార్యాలయంలో జెండా ఆవిష్కరణ


బేస్తవారిపేట జంక్షన్‌లో సైనిక వితంతువులకు సన్మానం


మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చైర్మన్, కమిషనరు తదితరులు


పొదిలి : నగర పంచాయతీ కార్యాలయంలో..


తర్లుపాడులో 76 మీటర్ల భారీ జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ


జార్జి కాలేజీ గణతంత్ర వేడుకల్లో డాక్టర్ సతీష్, కళాశాల బృందం

ఉత్తమ సేవలకు ప్రశంస


కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న డీటీ శ్రీనివాస్


ఏఓ శ్రీనివాసులు


రాచర్ల వ్యవసాయాధికారి అబ్దుల్ రఫీక్


పొదిలి సీఐ వెంకటేశ్వర్లు


పొదిలి తహసీల్దార్ కృష్ణారెడ్డి

మార్కాపురం: రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా మార్కాపురానికి చెందిన పలువురు అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాసరెడ్డి, రాయవరం పంచాయతీ సెక్రటరీ మోహన్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి, విద్యాశాఖలో పనిచేస్తున్న రమేష్‌రెడ్డి వేములకోట సచివాలయ 2 సర్వేయర్ దారివేముల జెస్సీకా తదితరులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. కాగా పోలీసు సిబ్బందిలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, పీసీలు షరీఫ్, ఆంజనేయులు, హోంగార్డు లక్ష్మణ్, బీజేపీ నేత పీవీ కృష్ణారావుకు ప్రశంస పత్రాలు అందజేశారు.

పొదిలి: పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎస్సై ఉన్నం వేమన, ఏఎస్సై కేజీ సత్యనారాయణ ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. వీరికి జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, ఇతర జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

రాచర్ల: మండల వ్యవసాయాధికారి షేక్.అబ్దుల్ రఫీక్ ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాచర్ల గ్రంథపాలకుడు కంబాల శ్రీధర్‌రెడ్డికి ప్రశంస పత్రం దక్కింది. వీరికి మండల అధికారులు అభినందనలు తెలిపారు.

ఈద్గా, మినార్ నిర్మాణానికి శంకుస్థాపన


ప్రత్యేక దువాలో పాల్గొన్న నజీర్, ముస్లింలు

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త, రిటైర్డ్ వార్డెన్ నజీర్ ఆధ్వర్యంలో సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో తర్లుపాడు రోడ్డులోని రియాజుల్ ఈద్గా ఆర్చ్, మినార్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసి ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ.. తన వ్యక్తిగత నిధులతో ఈ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాగా గతంలో ఈద్గా ప్రహరీ నిర్మాణానికి నజీర్ ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ముతవల్లీలు కరీముల్లా, సయ్యద్ గఫూర్, సీఎం ఖాశీం, భాషా, మదీనా, బిలాల్, కౌసర్, అబూబకర్, ఉమర్ ఫరూక్ మసీదుల ముతవల్లీలు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఏ దినోత్సవమైతే మాకేంటి?

● జోరుగా మాంసం విక్రయాలు ● పట్టించుకోని అధికారులు

మార్కాపురం టౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం, మాంసం విక్రయాలపై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే మార్కాపురం పట్టణంలో చికెన్, మటన్, చేపల విక్రయాలు జోరుగా సాగాయి. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చికెన్ షాపులను తెరిచినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలు వెల్లువెత్తాయి.


చేపల మార్కెట్ వద్ద చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు


మటన్ వ్యాపారం

విదేశీ, డిఫెన్స్ మద్యం స్వాధీనం


మద్యాన్ని చూపుతున్న ఎక్సైజ్ సీఐ నరహరి, వెంకటరెడ్డి

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో అనుమతి లేకుండా విక్రయిస్తున్న విదేశీ, డిఫెన్స్, తెలంగాణ, పాండిచ్చేరికి చెందిన 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ నరహరి తెలిపారు. తనిఖీలో మార్కాపురం సీఐ వెంకటరెడ్డి, ఎస్సై గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.